1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 36 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE :36 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 26 February 2026 PAGES : 8 PRICE : 3/-

# దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం కీలక భేటీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**ప్రజల దృష్టి మరల్చేందుకే మాపై వైకాపా దుష్ప్రచారం**

“తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఒకప్పుడు ఏడు కొండలు కాదు.. రెండు కొండలని అసెంబ్లీలో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని ఆనాడే చాలా స్పష్టంగా చెప్పాం. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ పిచ్చి పరాకాష్ఠకు చేరింది. విగ్రహాల ధ్వంసాన్ని ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడారు. తప్పు చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాల్సింది పోయి మాపైనే ఎదురుదాడికి దిగారు.

**నివేదికను ఎందుకు తొక్కిపెట్టారు?**

నెయ్యి కల్తీపై 2022లో నివేదిక వస్తే అప్పటి పాలకులు ఎందుకు తొక్కిపెట్టారు? తప్పు జరుగుతోందని తెలిసి కూడా దాన్ని కొనసాగించారు. కల్తీ జరుగుతోందని నివేదికలో చాలా స్పష్టంగా చెబితే దాన్ని తొక్కిపెట్టి యథేచ్ఛగా కొనసాగించారు. నేను సీఎం కాగానే ప్రక్షాళన మొదలుపెట్టా. పొరపాటు జరుగుతోందని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపాం. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే నేను ప్రస్తావించా. వైకాపా నేతలకు దేవుడంటే లెక్కలేనితనమనుకోవాలా?విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా?దేవుడి పవిత్రతను దెబ్బతీయడం మహాపాపం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం” అని చంద్రబాబు అన్నారు.

## నోరు జారొద్దు.. అవసరమైతే ట్రంప్ పదవీకాలం ముగిసేవరకు చూస్తాం: తేల్చిచెప్పిన భారత్




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 05)

అమెరికా- భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఒప్పందానికి కొన్ని నెలల ముందు ఇరుదేశాలకు చెందిన నాయకుల మధ్య జరిగిన కీలక సమావేశానికి సంబంధించిన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ట్రేడ్ డీల్ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదవీకాలం ముగిసేవరకు వేచి చూస్తామని నాడు భారత్ తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది.

కథనం ప్రకారం.. సెప్టెంబరు ప్రారంభంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ల మధ్య సమావేశం జరిగింది. ఆ సమయంలో భారత ప్రభుత్వంపై, ప్రధాని మోదీ పై -మిగతా 2లో

## ప్రజాస్వామ్యాన్ని రక్షించండి



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 05)

పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని సుప్రీంకోర్టుకు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని ఆరోపించారు. సర్ కసరత్తును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోర్టులో బుధవారం ఆమె స్వయంగా వాదనలు వినిపించారు. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మల్యాబాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలి కూడా సభ్యులుగా ఉన్నారు. ఎన్నికల సంఘానికి ఇప్పటికే ఆరు లేఖలు రాశానని, తమకు ఎక్కడా న్యాయం జరగలేదని త్రిసభ్య -మిగతా 2లో

## భగవంతుడి ముందు దోషులు మోకరిల్లే వరకు మా యుద్ధం: పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

వైకాపా హయాంలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. తప్పు జరిగినప్పుడు క్షమాపణ చెప్పకుండా తిరిగి తమపైనే దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నివాసంలో కూటమి నేతల కీలక భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు.

**అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా?**

“లడ్డూ తయారీలో నెయ్యి వాడలేదని అన్ని నివేదికల్లో తేటతెల్లమైంది. ఏ నివేదికలోనూ వైకాపా నేతలకు క్లీన్ చిట్ ఇవ్వలేదు. ఫిష్ ఆయిల్, పందికొవ్వు ఉండే అవకాశాలున్నాయని చెప్పారు. అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా? వాస్తవాలు చూసుకోరా? నేను, చంద్రబాబు మాట్లాడేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉంటాం. గతంలో ఎన్‌డీడీబీ నివేదికను సీఎం మాకు చదివి వినిపించారు. జంతుకొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశం. ప్రజలు మాకు ఐదేళ్ల అవకాశం ఇచ్చినప్పుడు అధికారంలోకి వచ్చిన 2 నెలల్లోనే అసత్యాలు చెబుతామా?కళ్లముందు ఆధారాలు ఉన్నప్పుడు మాట్లాడకపోతే ఎలా అని చెప్పాల్సి వచ్చింది. సాధారణంగా వ్యక్తులు, వర్గాలపై కక్షలుంటాయి. వైకాపా నేతలు మాత్రం భగవంతుడిపై పగ పెట్టుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దోషులను వదిలిపెట్టం. ఇది ఇక్కడితో ఆగదు. ఏడుకొండలవాడికి వైకాపా నేతలు క్షమాపణ చెప్పాలి. భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు మా యుద్ధం కొనసాగుతుంది” అని పవన్ అన్నారు.

**పాలు సరఫరా చేయని సంస్థ.. నెయ్యి ఎలా పంపిణీ చేస్తుంది?: పీవీఎన్ మాధవ్**


గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు దిగజారాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నేతలు వాళ్లకు వాళ్లే క్లీన్‌చిట్ ఇచ్చుకున్నారని చెప్పారు. పాలసేకరణే చేయని డెయిరీ.. నెయ్యి ఎలా పంపిణీ చేస్తుందని ప్రశ్నించారు. “రూ.320కే నెయ్యి వచ్చే పరిస్థితి ప్రపంచంలో ఎక్కడైనా ఉందా?నెయ్యి కాని నెయ్యితో లడ్డూ తయారు చేసిన పరిస్థితిని చూశాం. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే తీరును ఏమనాలి?అన్యమతస్థుల ప్రాబల్యంతో ఓటు బ్యాంకు -మిగతా 2లో

## వైసీపీది బూతు సిద్ధాంతం.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల ధ్వజం

**11 సీట్లొచ్చినా జగన్‌లో మార్పు రాలేదన్న ధూళిపాళ్ల**

**నెయ్యి పాపానికి వైసీపీయే క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**గతానికి, ప్రస్తుత పాలనకు తేడా గమనించాలని సూచన**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో సాగిన అరాచక పాలనకు, ప్రస్తుత ప్రజాస్వామ్య పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడును మాచర్ల వంటి ప్రాంతాలకు వెళ్లకుండా అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు జగన్ పర్యటనలు ప్రశాంతంగా సాగుతున్నాయంటే అది కూటమి ప్రభుత్వ ఉదారత అని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ రాష్ట్రంలో ఆటవిక పాలనే ఉంటే -మిగతా 2లో

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నాడే ప్రజాస్వామ్యం ఖూనీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిజంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయింది చంద్రబాబునాయుణ్ని అక్రమ కేసులో అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టినప్పుడేనని గుర్తుచేశారు. జగన్ తన హయాంలో జరిగిన ప్రజాస్వామ్య వధపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆయన బుధవారం సాయంత్రం ఇక్కడ ఏపీ భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. స్కిల్ కేసులో చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని ఈడీ ఇటీవల ఛార్జిషీట్‌లో పేర్కొనడం ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీచేశారో -మిగతా 2లో

## ఆ నమ్మకంతోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: చింతకాయల విజయ్

- దేశంలోనే 25.3 శాతం పెట్టుబడులతో ఏపీ నెంబర్ వన్ అని వెల్లడి
- మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామన్న విజయ్
- గత ప్రభుత్వంతో పోలిస్తే క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని వివరణ
- అమరావతి, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో రాష్ట్రానికి కొత్త గుర్తింపు అని ఉద్ఘాటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

కూటమి ప్రభుత్వంపై ఏర్పడిన బలమైన నమ్మకంతోనే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు



వెల్లువెత్తుతున్నాయని, దేశవ్యాప్తంగా వచ్చిన సర్వేల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం, పాలనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ఇది మాటల ప్రచారం కాదని, -మిగతా 2లో

## అరాచకవాదుల పరామర్శలకు జగన్ పర్యటించడం సిగ్గుచేటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 05)

వైకాపా నేతల అరాచకాలను సమర్థిస్తూ.. వారి పరామర్శకు జగన్ పర్యటనలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. గుంటూరులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ‘వైకాపా నేతల తీరు చూస్తుంటే.. రాజకీయాలన్నా, రాజకీయ నేతలన్నా ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. అరాచకవాదులను పరామర్శించేందుకు జగన్ వెళ్తున్నారు. దళిత, మైనారిటీలను చంపి డోర్ డెలివరీ చేసే నాయకులను, బాలుడిని చంపిన వ్యక్తులను పరామర్శించే పనిలో జగన్ బిజీగా ఉన్నారు. బూతులు మాట్లాడేవారిని, విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తున్నారు. అంబటి రాంబాబు అసభ్యంగా మాట్లాడడంతోనే కార్యకర్తలు అడిగేందుకు వెళ్లారు. మంత్రివర్గ సమావేశంలో తిరుమల నెయ్యి విషయంలో దిగ్భ్రాంతికర విషయాలు తెలిశాయి. -మిగతా 2లో

## ప్రభుత్వం జారీ చేసిన పట్టాలకు హద్దులు చూపించండి

**బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొలిశెట్టి పవన్ కుమార్ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత**



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 5)**

బద్వేల్ మండలం గుంతపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 958/2లో 2008 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పిల్లలని ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు రెండు సెంట్లు స్థలం కేటాయించి వందమందికి పట్టాలు మంజూరు చేశారు కానీ అప్పుడు నుండి ఇప్పటివరకు స్థలాలు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియలేదు ఎన్నిసార్లు దృష్టికి తీసుకు వెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది అని మీడియాకు తెలియజేశారు. కానీ ఇప్పుడు ఈ స్థలంలో ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు కొన్ని రోజుల క్రితం బోర్డు నాటారని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు పట్టాలు ఇచ్చారని తెలిసి కూడా ఇప్పుడు ప్రభుత్వ భూమి అని బోర్డు నాటడం విడ్డూరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరు పేదలైన మాకు కేటాయించి ఇంటి స్థలం ఎక్కడుందో రెవెన్యూ అధికారులు మాకు చూపించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అనంతరం బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొలిశెట్టి పవన్ కుమార్, బద్వేల్ టౌన్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ బటన్ ఆపరేషన్ చేసుకున్న మహిళలకు ఇచ్చిన ఇంటి స్థలాలు సర్వే చేసి స్థలాల కేటాయించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతపల్లె కుమ్మరి, కొట్టాల నివాసులు పాల్గొన్నారు.

## మూలపల్లి ప్రభుత్వ భూమిపై ఆకస్మిక తనకి



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 5)**

రెవిన్యూ సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బద్వేలు ఆర్‌డిఓ చంద్రమోహన్ కాశి నాయన మండలం మూలపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 1లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా చదును చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు, అక్కడ పనిచేస్తున్న ఒక జెసిబి, రెండు హిటాచీలు, ఒక టిప్పర్ వాహనాన్ని తక్షణమే సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించబోమని ఈ సందర్భంగా ఆర్డీఓ స్పష్టం చేశారు. సర్వే నంబర్ 1కు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను తక్షణమే సిద్ధం చేసి పంపవలసిందిగా మండల తహశీల్దార్‌ను ఆదేశించారు. అక్రమ భూకబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ భూములపై ఎవరైనా అక్రమంగా చేతులు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీతో మూలపల్లి ప్రాంతంలో కలకలం రేగగా, ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖ తీసుకుంటున్న చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చింతల తండాలో గ్రామదర్శిని కార్యక్రమం







**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 5)**

స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం చింతలతండ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతల తండా స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ ఏఈ ఎస్ మరియాదాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పిల్లలు పెద్దలు వ్యక్తిగత పరిశుద్ధతపై అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్య సూత్రాలను పాటించడం వలన అనారోగ్యాలకు స్వస్తి పలకవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## నోరు జారొద్దు.. అవసరమైతే ట్రంప్ పదవీకాలం ముగిసేవరకు చూస్తాం: తేల్చిచెప్పిన భారత్

ట్రంప్, ఆయన వాణిజ్య సలహాదారు పీటర్ నవారో సహా పలువురు అధికారులు నోరు పారేసుకోవడం, టారిఫ్‌ల విషయంలో పలుమార్లు బెదిరింపులకు పాల్పడిన విషయం కూడా తెలిసిందే. నాడు జరిగిన భేటీలో భారత్ తన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. 'ట్రంప్, ఆయన పరిపాలనాధికారుల బెదిరింపులకు భారత్ తలొగ్గదు. ట్రేడ్ డీల్ కోసం ట్రంప్ పదవీకాలం ముగిసేవరకు వేచి ఉండటానికి కూడా సిద్ధంగా ఉన్నాం' అని డోభాల్ రూబియోతో చెప్పినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది.దీంతోపాటు భారత్‌పై బహిరంగ విమర్శలు తగ్గిస్తే ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిలోకి వస్తాయని డోభాల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం జరిగిన కొన్ని రోజులకే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ప్రధాని మోదీకి ట్రంప్ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆ సమయంలో ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశం గురించి అమెరికా (ఖూూా) విదేశాంగ ప్రతినిధి మాట్లాడుతూ.. ప్రైవేటు చర్చల వివరాలు బయటకు వెల్లడించలేమన్నారు. ఇక, భారత్ దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## వైసీపీది బూతు సిద్ధాంతం.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల ధ్వజం

జగన్ హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేదా అని ఆయన ప్రశ్నించారు.

ముఖ్యంగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ధూళిపాళ్ల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీబీఐ ఛార్జ్ షీట్ లోని ఎన్డీడీబీ రిపోర్ట్ ప్రకారం యానిమల్ ఫ్యాట్ ఉందనేది వాస్తవమని.. నిబంధనలు మార్చి అపవిత్రతకు పాల్పడింది వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలేనని ఆరోపించారు. అరవై లక్షల లడ్డూలలో కల్తీ నెయ్యి వాడటం ఆగమశాస్త్ర విరుద్ధమని, ఈ పాపానికి వైసీపీ నేతలే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "దొంగే దొంగా అని అరిచినట్లు" తప్పు చేసి కూడా చంద్రబాబునే క్షమాపణ కోరడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.

ఇక వైసీపీ నేతల భాషా ప్రయోగంపై స్పందిస్తూ.. ఆ పార్టీది 'బూతు సిద్ధాంతం'లా మారిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, సభ్యత ఉన్నవారెవరూ అలా మాట్లాడరని.. ఎక్కువ బూతులు తిడితే వైసీపీలో సన్మానాలు చేసే సంస్కృతి ఉందన్నారు. అంబటి ఇంటి వద్ద పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించలేదని, అదే జరిగి ఉంటే ఆయన అంత సురక్షితంగా ఉండేవారు కాదన్నారు. ఈ మొత్తం వ్యవహారాలపై లోతైన విచారణ జరగాలని, ముఖ్యంగా వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిల పాత్రపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటపడతాయని ధూళిపాళ్ల పేర్కొన్నారు.

## అరాచకవాదుల పరామర్శలకు జగన్ పర్యటించడం సిగ్గుచేటు

కల్తీ నెయ్యి విషయం నుంచి దృష్టి మళ్లించేందుకే జగన్ ఇలాంటి పరామర్శలు చేస్తున్నారు. వైకాపా అరాచకాలను భరించలేక ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా వైకాపా నేతల తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు'.. అని ఎద్దేవా చేశారు.

**పరామర్శల పేరుతో జగన్ డ్రామాలు: మంత్రి దుర్గేష్**

ఈనాడు, అమరావతి: పరామర్శల పేరుతో జగన్ డ్రామాలాడుతున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం క్షమించరాని నేరమని, కోట్ల మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీయడమే జగన్ లక్ష్యం**
**మంత్రి సత్యప్రసాద్, చీఫ్ విప్ ఆంజనేయులు**

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా వైకాపా అధినేత జగన్ పనిచేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. వారిద్దరూ బుధవారం వేర్వేరుగా విలేకర్లతో మాట్లాడారు. దండయాత్రకు వెళ్లినట్టు జగన్ గుంటూరు వెళ్లారని, అంబులెన్స్‌కూ దారి ఇవ్వకుండా ప్రజల్ని వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బూతులు మాట్లాడిన వారికి మద్దతుగా రాష్ట్ర బంద్ చేస్తానంటూ వైకాపా అధినేత జగన్ అనడం సిగ్గుచేటని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. గుంటూరు పర్యటనలో జగన్ అడుగడుగునా ట్రాఫిక్ నిబంధనల్ని ఉల్లంఘించి ప్రజల్ని ఇబ్బంది పెట్టారని, పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టేలా నానాయాగీ చేశారని బుధవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ తన మందీ మార్బలంతో గుంటూరు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేశారు. బూతులు మాట్లాడిన నేతలకు చీవాట్లు పెట్టాల్సింది పోయి సంఘీభావం తెలుపుతున్నారు. 34 కి.మీ. 30 నిమిషాల్లో వెళ్లాలి. కానీ జగన్ కొన్ని గంటలపాటు ప్రయాణించారు. తిరుగు ప్రయాణాన్ని మాత్రం 30 నిమిషాల్లో పూర్తి చేశారు" అని వరుస విమర్శలు చేశారు.

## ఆ నమ్మకంతోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: చింతకాయల విజయ్

గణాంకాలే నిదర్శనమని స్పష్టం చేశారు.దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25.3 శాతంతో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని, పెట్టుబడుల ఆకర్షణలో ముంబయి, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను కూడా అధిగమించిందని విజయ్ వివరించారు. గతంలో భయపడి పారిపోయిన పెట్టుబడిదారులు ఇప్పుడు పోటీపడి రాష్ట్రానికి రావడం కూటమి ప్రభుత్వంపై విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. ఈ అభివృద్ధి కారణంగానే గత ప్రభుత్వంతో పోలిస్తే రాష్ట్రంలో తలసరి ఆదాయం 12 శాతం పెరిగిందని తెలిపారు. పరిశ్రమలు, ఉద్యోగాలు పెరిగితేనే ఇది సాధ్యమని, ఇది కూటమి పాలన ఫలితమేనని అన్నారు.

ఉద్యోగాల కల్పన విషయంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విజయ్ తెలిపారు. మాటల్లో కాకుండా చేతల్లో ఉద్యోగాలు చూపించిన నాయకత్వం తమదని, గత పాలనలో నిరుద్యోగులను మోసం చేసిన పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.

గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు పెరిగిపోయాయని, ఐదేళ్లు రాజకీయ కుతంత్రాలతోనే గడిచిపోయాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చట్టపాలన అమలవుతోందని, నేరస్తులు భయపడే పరిస్థితి ఏర్పడిందని, ఫలితంగా క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని చెప్పారు.

రాజధాని అమరావతిని మళ్లీ అభివృద్ధి పథంలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని విజయ్ అన్నారు. ఒకప్పుడు నిరసనలతో ఉన్న అమరావతి, ఇప్పుడు ఏ స్థాయిలో అభివృద్ధి చెందుతోందో గూగుల్ మ్యాప్‌లో చూస్తే తెలుస్తుందన్నారు. విశాఖలో ప్రధాని చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించడం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు. గాజువాక స్టీల్ ప్లాంట్‌కు నిధులు విడుదల చేయించి ఆ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ, తెలుగు ప్రజలు గర్వపడేలా పాలన సాగిస్తున్నారని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నాడే ప్రజాస్వామ్యం ఖూనీ

న్యాయస్థానానికి చెప్పిందన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ రాష్ట్రమంతా రావణకాష్ఠం సృష్టించిన విషయాన్ని జగన్ మరిచిపోయినా ప్రజలు మరిచిపోరన్నారు. నోరుపారేసుకొనేవారిని, దాడులు చేసేవారిని మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన వ్యక్తి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలోనే అత్యంత సీనియర్ నాయకుడైన చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన జుగుప్సాకరమైన వ్యాఖ్యలను వెనకేసుకురావడం ద్వారా ప్రజాస్వామ్యం, నైతిక విలువలకు తాను ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో జగన్ చెప్పకనే చెప్పారని ఎద్దేవా చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

ధర్మాసనానికి మమతా బెనర్జీ తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయం చేయాలని అభ్యర్థించారు. సర్ కసరత్తును భాజపా పాలిత అస్సాంలో ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వాదనల అనంతరం ఎన్నికల సంఘంతో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్య ఎన్నికల అధికారికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9వ తేదీకల్లా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ అదే రోజుకు కేసు విచారణను వాయిదా వేసింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ కూడా వాదనలు వినిపించారు.

## భగవంతుడి ముందు దోషులు మోకరిల్లే వరకు మా యుద్ధం: పవన్

పెంచుకోవాలనేది వాళ్ల లక్ష్యం. నిబంధనలు పట్టించుకోకుండా లడ్డూ ప్రసాదంలో పవిత్రతను తగ్గించేలా చేశారు. నివేదికలను పక్కనపెట్టి అసత్యాలతో సొంత మీడియాలో కథనాలు రాసుకున్నారు"అని మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోదండ రామాలయం నిర్మాణానికి పలువురు సహకారం

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 5)**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డు జాంబవంత నగర్లో నివాసం ఉంటున్న మున్సిపల్ కార్మికులు ప్రాంతంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయం పునర్నిర్మాణం, విగ్ర ప్రతిష్టకు పలువురు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని రామాలయం కమిటీ సభ్యులు వల్లంకొండు వెంకటరమణ, కెవి సుబ్బారావు, చెన్నంపల్లి రామకోటి రాజు, పెద్ది సుధాకర్, పబ్బతి చంద్రశేఖర్, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, బత్తల సునీల్ కుమార్, సివి నాగేశ్వరరావు, కామేశ్వరరావు, కాలువ నాగేంద్రతో పాటు పలువురున్నారు. గత 8 సంవత్సరాల క్రితం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల కుటుంబ సభ్యులందరికీ కలిసి నిర్మాణం చేసుకున్న శ్రీ కోదండరా స్వామి రామాలయం నిర్మాణం పూర్తిగా ఆగిపోవడంతో అక్కడ స్లాబ్ లెవల్‌లో ఉన్నటువంటి రామాలయం పునర్నిర్మాణం కోసం పలువురు దాతల సహాయ, సహకారాలు పొందడం జరిగింది. గురువారం ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డిని కలిసిన వెంటనే వారు రూ.50,116లు విరాళం ప్రకటించారు. అలాగే స్వామివారి విగ్రహాలు, దేవాలయానికి సంబంధించిన సామాగ్రికి దేవాదాయశాఖ ఈవో రామలింగారెడ్డి, అలాగే దేవాలయ ప్రాంగణంలో అవసరమైన రెవెన్యూ సర్టిఫికెట్ కోసం బద్వేల్ తహసిల్దార్ ఉదయభాస్కర్ రాజును పలువురు కమిటీ సభ్యులు కలిసి అవసరమైన అర్జీలను సమర్పించడం జరిగింది. స్పందించిన అధికారులు ఆలయానికి సంబంధించిన సర్టిఫికెట్‌లను అందజేస్తామన్నారు. దాదాపు రూ.8 లక్షల వ్యయంతో ఆలయ పనులు గురువారం పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. మరికొందరు దాతలు ముందుకు వచ్చి కోదండ రామస్వామి దేవాలయం నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయ, సహకారాలు అందజేయాలని పలువురు కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.






## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఫ్లెక్సీలు కట్టరాదు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 5)**

ఒంగోలు నగరంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ఓనర్స్, ఫ్లెక్సీ లను కట్టే కాంట్రాక్టర్ లను అందరిని ట్రాఫిక్ పిఎస్‌కు పిలిపించి ట్రాఫిక్ సిఐ జగదీష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డుకి అడ్డంగా గాని, ట్రాఫిక్‌కు ఏ విధమైన అంతరాయం కలిగించే విధంగా గాని, రోడ్డు మార్జిన్‌లు దాటి గాని, గవెర్నమెంట్ ప్రాపర్టీస్‌కు గాని, ఎటువంటి ఫ్లెక్సులు కట్టరాదని, ఆలా కట్టినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సిఐ తెలిపారు. సమావేశంలో ఫ్లెక్సీ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
06.02.26 శుక్రవారం


# పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 5)



ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ఫెస్టివల్‌ను ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు అద్భుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసుతో కలసి పాకల బీచ్‌ను సందర్శించి బీచ్ ఫెస్టివల్ నిర్వహణలో భాగంగా చేపట్టవలసిన ఏర్పాట్లు పై సంబంధిత అధికారులతో సమావేశమై తగు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. జిల్లలో తొలిసారిగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించేందుకు అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ నిర్వహణ, తాగునీటి వసతి, బందోబస్తు ఏర్పాట్లు పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సందర్శకులకు ఆహ్లాదం కలిగించేలా క్రీడలు, మౌలిక వసతులు కల్పించాలి. సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షోతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ముందుగానే ఏర్పాట్లు చేయాలని, స్థానిక వంటకాలతో కూడిన ప్రత్యేక ఫుడ్ కోర్టులను నిర్వహించాలని సూచించారు. సందర్శకులకు ఇబ్బంది కలగకుండా రెండు రోజులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్య ఏర్పాట్లు పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జెడి శ్రీనివాసరావు, పర్యాటకశాఖ అధికారి శ్రీరమ్య, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# వాణిజ్య పన్నుల వసూళ్లలో బాపట్ల ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 5)

వాణిజ్య పన్నుల వసూళ్లలో బాపట్ల ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వాణిజ్య పన్నుల వసూలు ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జరిగింది. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అధికారులు పనిచేయాల్సి ఉందని కలెక్టర్ చెప్పారు. రాష్ట్రానికి చెందిన పన్నులు పెండింగ్ లేకుండా రావాలన్నారు. సకాలంలో వచ్చేలా సక్రమమైన మార్గంలోనే వసూలు జరగాలన్నారు. జీఎస్టీ పన్నుల రూపంలో బాపట్ల జిల్లా నుంచి రూ.35 కోట్లు వసూలు జరుగుతున్నాయన్నారు. జీఎస్టీ పన్నుల పెంపుదలకు ట్రేడ్ లైసెన్స్ ల జాబితాలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. జీఎస్టీ అరియర్స్ పన్నుల వసూలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ప్రతి నెల జీఎస్టీ పన్నుల వసూలు లక్ష్యం, వాటి పురోగతిపై అధికారులతో సమీక్షిస్తామన్నారు. పన్నులు సక్రమంగా వసూలు జరగాలంటే అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు.

ఇప్పటికీ బాపట్ల జిల్లాలో పన్నుల వసూలు బాగానే జరుగుతుందని, రానున్న రోజుల్లో అన్నింటిలో బాపట్ల ప్రథమంగా నిలవడమే ముఖ్యమైన్నారు. ఆన్ లైన్ టాక్స్ పేయర్స్ నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతోందని కలెక్టర్ చెప్పారు. పన్నుల ఎగవేతదారులను అరికట్టడానికి నూతన విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. పట్టణ ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్స్ ల జాబితాలను సిద్ధం చేయాలని మునిసిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్సుల వివరాలను కార్మిక శాఖ అధికారులు ప్రతి నెల వాణిజ్య శాఖకు ఇవ్వాలన్నారు. రూ.15 వేలు వేతనం తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పరిశ్రమలశాఖ వద్ద లైసెన్సులు పొందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు వాణిజ్య శాఖకు నివేదించాలన్నారు. నెలవారీగా లైసెన్సుల మంజూరు, వివరాలను పంపాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో రూ.2.5 లక్షలకు మించి ఏదైనా కొనుగోలు జరిగినా, అభివృద్ధి, తదితర నిర్మాణ పనులు చేసినప్పటికీ టీడీఎస్ కింద జీఎస్టీ పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాల్సి ఉందన్నారు. గ్రానైట్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమల నుంచి పన్ను ఎగవేతదారులను అరికట్టాలన్నారు. ఈ ప్రక్రియలో భూగర్భ ఖనిజ, రోడ్లు రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల ద్వారా జరుగుతున్న పనులకు గుత్తేదారులు పన్నులు చెల్లించేలా నివేదికలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వాణిజ్య పన్నులశాఖ ఉప కమిషనర్ మురళీకృష్ణ, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# గ్రామ ఆరోగ్య క్లీనిక్‌కు 10 సెంట్ల భూమిని ప్రభుత్వానికి దానం ఇచ్చిన కుందూరు శివకుమారి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 5)



మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామం నందు గ్రామ ఆరోగ్య క్లినిక్ నిర్మాణానికి 10 సెంట్ల పట్టా భూమిని ఆ గ్రామస్థులైన కుందూరు శివకుమారి భర్త శ్రీనివాసరెడ్డి పెద్ద మనస్సుతో ప్రభుత్వం వారికి దానం ఇచ్చారు. చట్ట ప్రకారం అట్టి భూమిని రెవిన్యూ రికార్డులు నందు గ్రామ ఆరోగ్య క్లినిక్‌గా మార్పుదల చేసి ఉత్తరువులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె చిరంజీవి దాతను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్వీనర్, పీఎస్ఎస్ చైర్మన్ గోలమారి నాసర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ రోడ్లకు రూ.22.61 కోట్లు విడుదల

## సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 5)



కొండపి నియోజకవర్గంలోని పలు రోడ్లకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ రూ.22 కోట్ల 61 లక్షల విడుదల చేస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. జువ్విగుంట ఉప్పలపాడు వయా శివరాయిని పేట రోడ్డుకు రూ.6 కోట్ల 7 లక్షలు, నాగిరెడ్డిపాలెం చెరుకూరు వయా పైరెడ్డిపాలెం రోడ్డుకు రూ. 2 కోట్ల 50 లక్షలు, సింగరాయకొండ రామానందపురం రోడ్డుకు రూ. 1 కోటి 73 లక్షలు, పెల్లురు వాసేపల్లిపాడు రోడ్డుకు రూ.2 కోట్ల 38 లక్షలు, కొణిజేడు పొందూరు రోడ్డుకు రూ. 2 కోట్ల 41 లక్షలు, టంగుటూరు ఆలకూరపాడు వయా మదనూరు రోడ్డుకు రూ. 3 కోట్ల 20 లక్షలు, టంగుటూరు తాళ్లపాలెం రోడ్డు రూ.1 కోటి, కామేపల్లి చీచీ కండ్రిక రోడ్డుకు రూ.2 కోట్ల 81 లక్షలు, అనకర్ల రాగలగడ్డ పాలెం రోడ్డుకు రూ.51 లక్షలు కలిపి మొత్తం రూ. 22 కోట్ల 61 లక్షలు విడుదల చేసింది. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలో రోడ్లకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# త్రిపురాంతకంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 5)



త్రిపురాంతకంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను విజయ వంతంగా నిర్వహించ డానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో మహాశివరాత్రి సందర్భంగా త్రిపురాంతకం దేవస్థానం లో ఉత్సవాలు నిర్వహించడానికి రెవెన్యూ, పోలీస్, దేవాదాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, అర్ అండ్ బి శాఖ, తదితర అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. దేవస్థాన ప్రాంగణంలో ఎప్పటికప్పుడు అసౌకర్యం లేకుండా పారిశుద్ధ్య కార్యక్ర మాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శివరాత్రికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులు, త్రాగునీటి సౌకర్యం, ఆలయంలో క్యూ లైన్‌ల ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు. అదే విధంగా ప్రత్యేక కమాండ్ కంట్రోలర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు పరిరక్షణ చేయాలని పోలీసులకు సూచించారు. ఏర్పాట్లను పరిరక్షించే అధికారులు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని పర్యవేక్షణ చేయాలనే ఆయన అన్నారు. అనంతరం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి పానకాలరావు మాట్లాడుతూ త్రిపురాంతకేశ్వర స్వామి రథోత్సవానికి 45 వేల నుంచి 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు అభిషేకా లు మొదల వుతాయ ని అన్నారు. బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానం లో కూడా కుంకు మార్చనలు జరుగు తాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 10, 100, 250 టికెట్లను ప్రవేశపెడు తున్నామన్నారు. భోజనం వసతి, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు వేడి పాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరాంరెడ్డి, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**



**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 5)**

అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి మహిళ చదవడం, వ్రాయడం నేర్చుకుని అక్షరాస్యులగా మారాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ మండలం, పాకల గ్రామంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గురువారం సాయంత్రం సందర్శించారు. అక్షరాలు దిద్దుతున్న మహిళలతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. హాజరవుతున్న మహిళలు, బోధనా పద్దతులు, తరగతుల నిర్వహణ, హాజరు నమోదు తదితర అంశాలపై వాలంటీర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మహిళ రోజుకు కనీసం ఒక్క గంట సమయం కేటాయించి చదవడం, వ్రాయడం నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని చదువురాని వారి కోసం ఏర్పాటు చేసిందని, రోజువారీ కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత రాత్రి వేళల్లో చదువు కోడానికి ఒక చక్కని అవకాశం కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ప్రతి ఒక్కరూ కనీస విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను కూడా అభ్యాసకులకు అందించడం జరిగిందని, దీని ద్వారా చదవడం, వ్రాయడం, చిన్న పరీక్షలు సులువుగా వ్రాసే ధైర్యం వస్తుందని అన్నారు. ఒక్క వారం రోజుల్లోనే కొన్ని మాటలు చదవడం, వ్రాయడం కూడా వస్తుందని, అందించిన పుస్తకాలు పూర్తయ్యే వరకు నేర్చుకుంటే అన్ని వస్తాయని ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా మీ ద్వారా చదివించడానికి చక్కని అవకాశం ఏర్పడుతుందని అన్నారు. సంతకం నేర్చిన మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారని, కుటుంబ వ్యవహారాలను కూడా సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. జిల్లాలో లక్షా,29 వేల 497 మందిని ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జడ్పీ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, వయోజన డిడి జగన్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి





# వాణిజ్య పన్నుల వసూళ్లలో బాపట్ల ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలి



## హరితాంధ్రప్రదేశ్ సాధనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 5)**

హరితాంధ్రప్రదేశ్ సాధనలో ప్రజలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. ఈ దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంపుపై గురువారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది.

జిల్లా అటవీ అధికారి (సోషల్) రాజశేఖర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కూడా అన్ని విధాలుగా అభివృద్ధి సాధించేలా స్వర్ణాంధ్ర – 2047 ప్రణాళికలో అడవుల పెంపకంపైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ – గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, విద్య, గిరిజన, పరిశ్రమలు శాఖలు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థలను భాగస్వాములను చేస్తూ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెరిగేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సగటున ప్రస్తుతం 30 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 2030 నాటికి 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి పెంచాలన్నది లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అటవీ విస్తీర్ణం 37% ఉందన్నారు. దీనికి 2030 నాటికి మరో ఏడు శాతం జోడించాల్సి ఉందన్నారు. దీని పై కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు సంబంధిత శాఖల నుంచి డిమాండును తెలుసుకోవాలన్నారు.

ఆ మేరకు మొక్కలు సరఫరా చేసి, నాటించి, పర్యవేక్షించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అందుబాటులో ఉన్న స్థలాలను అడవుల పెంపకానికి సమర్థంగా వినియోగించుకునేలా భాగస్వాములు దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ ( టెరిటోరియల్ ) వినోద్ కుమార్, డీఈవో రేణుక, ఆర్. ఐ.ఓ. ఆంజనేయులు, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. రవి నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఉద్యానవనం, నీటిపారుదల, జాతీయ రహదారులకు అధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయే లక్ష్యం

**19 నెలల్లో ఒక్క రూపాయి ఛార్జీ కూడా పెంచలేదు**
**ఆర్డీఎస్ఎస్ తో గ్రామాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరా**
**75,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం**
**వైసీపీ ప్రభుత్వంలో పెంచిన కరెంట్ బిల్లులపై వాళ్లే ధర్నాలు**
**గొడవలు సృష్టించి జనాల్లోకి వెళ్లాలని జగన్ ప్రయత్నం**
**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(షణ్ముఖ వెలుగు, మండపేట, ఫిబ్రవరి 5)**


ప్రజల్లో విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయి కలగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం పర్యటించారు. మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేటతో పాటు టేకి గ్రామంలో ఒక్కొక్కటి రూ.2.61 కోట్లతో నిర్మించిన 33ల11 కేవీ సబ్ స్టేషన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీ కూడా పెంచలేదన్నారు. విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబుకు ఎంతో అనుభవం ఉందని, ఆయన అనుభవంతోనే వైసీపీ ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెడుతున్నామన్నారు. ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కొన్ని నిర్మాణం పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణ దశలోనూ, ఇంకొన్ని టెండర్ దశలోనూ ఉన్నాయని తెలిపారు.

**ఒక్కో యూనిట్ పై రూ.1.19 తగ్గింపు.....**


విద్యుత్ శాఖకు సంబంధించి ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో రూ.175 కోట్లలో నిర్మాణ పనులు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనులతో ఫీడర్ల బైఫరికేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. దీంతో రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించడంతో పాటు వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 75,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్ని వనరులూ ఉన్నా... గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క యూనిట్ విద్యుత్ ను కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదని విమర్శించారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేయడంతో ప్రజలపై రూ.30 వేల కోట్ల అదనపు భారం పడిందన్నారు. తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెంచిన ఛార్జీలపై వాళ్లే ధర్నాలు చేస్తున్నారని, వారు పెంచిన విద్యుత్ ఛార్జీలపై అసెంబ్లీలోనూ ప్రశ్నలు వేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో డిసెంబర్ లో ఏపీఈఆర్సీ రూ.5 వేల కోట్ల భారం ప్రజలపై వేసిందన్నారు. ఆ భారాన్ని ప్రజలపై వేయకుండా కూటమి ప్రభుత్వమే భరించే విధంగా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. అదే విధంగా వైసీపీ ట్రూ అప్ చేసిన 40 పైసల్లో ఇప్పటికే 13 పైసలు ట్రూ డౌన్ చేశామని, మిగిలిన మొత్తాన్నీ త్వరలోనే ట్రూ డౌన్ చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల సమయానికి ఒక్కో యూనిట్ కు రూ.1.19 తగ్గించేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు.

**అభ్యంతరకర భాషతో రెచ్చగొడుతున్నారు...**

వైసీపీ నేతలు అభ్యంతరకర భాషతో తెలుగుదేశం శ్రేణులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గొడవలను ప్రోత్సహించి, గొడవలు సృష్టించి ప్రజల్లోకి వెళ్లడానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. సీఎంగా చేసిన వ్యక్తి మాట్లాడకూడని, సభ్య సమాజం అసహ్యించుకునే విధంగా జగన్ మాటలు ఉన్నాయని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు కూడా ఒక వేదిక ఉందని తెలిపిన మంత్రి, ప్రజల ఓట్లతో గెలిచిన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఒక్క రోజు కూడా అసెంబ్లీకి రాలేదని తెలిపారు. గత ప్రతిపక్షంలో తాము 15 మందిమే ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడామని ఆయన గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో చదివే పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలన్న ధ్యేయంతో పని చేస్తున్నామని వెల్లడించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా రూ.33 వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్, రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. తల్లికి వందనంతో రూ.10,000 కోట్లను పిల్లల కోసం తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో పాటు స్థానిక కూటమి నేతలు, విద్యుత్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# శ్రీరామ్ హాస్పిటల్ మొదటి గురువారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## డాక్టర్ చాపల వంశీకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 5)

గత 15 సంవత్సరాలుగా ప్రతి నెల మొదటి గురువారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో భాగంగా శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన మొదటి గురువారం ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో ముందుగా చిన్న పిల్లలలో సీజనల్‌గా వచ్చే వ్యాధులు, వాటి నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రముఖ చిన్న పిల్లలు మరియు పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ నరహరి వెంకట సుస్మిత, అలాగే బీపీ ,షుగర్ ,థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక జీవన శైలి వ్యాధుల పట్ల పాటించవలసిన నియమాలు - నిబంధనలు, ఆహార నియమాలు గురించి జనరల్ , ఫ్యామిలీ ఫిజిషన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు,దంత సమస్యలు గురించి డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ అవగాహన కల్పించారు. సుమారు 250 మంది తమ ఆరోగ్య సంరక్షణ కోసం అల్ట్రా సౌండ్ స్కాన్, ఈసీజీ, బీపీ, షుగర్, థైరాయిడ్, హిమోగ్లోబిన్, బీ ఎం డి లాంటి 8 వేల రూపాయల విలువ గల 13 రకాల వివిధ టెస్ట్ లను ఈ శిబిరంలో ఉచితంగా వినియోగించుకోవడం జరిగింది. ఈ మొదటి గురువారం ఉచిత వైద్య శిబిరం నందు సీనియర్ ఎముకలు, కీళు ,, నరములు, కీళ్ల మార్పిడి, యాక్సిడెంట్ , వెన్నెముక శస్త్ర చికిత్సా నిపుణులు, చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ , సీనియర్ గర్భకోశ ప్రసూతి వైద్య నిపుణులు మరియు హైరిస్క్ ప్రెగ్నన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, డయాబెటాలజిస్ట్, జనరల్ మరియు ఫ్యామిలీ ఫీజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దోనె సృజన్ , ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్ నాగిడి కుమార్ వర్మ , న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ వలి బాబు , చిన్న పిల్లలు మరియు పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ నరహరి వెంకట సుస్మిత, చెవి ముక్కు గొంతు ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ తాడి సాయి ప్రసాద్, అనస్థీషియా మరియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ముప్పరాజు దీప్తి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, స్మైల్ డిజైనింగ్, డెంటల్, కాస్మొటిక్ సర్జన్ డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ, ఫీజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కిన ఏడుకొండలు పాల్గొని, అందరినీ పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. పేద ప్రజల కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెలా మొదటి గురువారం ఒంగోలు గుంటూరు రోడ్డులోని మన శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు




# క్విస్ ఫెస్ట్ 2026కి ముమ్మర ఏర్పాట్లు

## నాలుగు రోజుల పాటు జరగనున్న వివిధ కార్యక్రమాలు

### దేశవ్యాప్తంగా వివిధ కాలేజీల నుంచి పోటీదారులు పాల్గొననున్న వేలాదిమంది విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 5)




ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్విస్ ఫెస్ట్ 2026 ఘనంగా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు నాలుగు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ఈ ఏడాది నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఫెస్ట్ లో భాగంగా టెక్నికల్, కల్చరల్స్, స్పోర్ట్స్, థీమ్ ఎక్స్ పో, పేపర్ ప్రజంటేషన్ తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి విభాగంలో గెలుపొందిన వారికి నగదు బహుమతి, షీల్డ్ లు, ప్రశంస పత్రాలు అందజేస్తారు. అన్ని ఈవెంట్లకు కలిపి దాదాపు రూ.10లక్షల విలువ గల బహుమతులను అందిస్తున్నట్లు క్విస్ కళాశాల యాజమాన్యం వెల్లడించింది. జాతీయస్థాయిలో జరిగే ఈ ఫెస్ట్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి విద్యార్థులు పాల్గొననున్నారు. ఫెస్ట్ లో భాగంగా విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రముఖ సింగర్ రమ్య బెహరాతో మ్యూజిక్ కన్సర్ట్ ని కూడా ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గెస్ట్ ఆఫ్ ఆనర్ గా ఇస్రో ఐపీఆర్ సీ యూనిట్ మాజీ డైరెక్టర్ బదరీ నారాయణ మూర్తి, స్పెషల్ గెస్ట్ గా బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్ రెడ్డి సారెళ్ల హాజరుకానున్నారు.

**టీషర్ట్ లాంచ్ చేసిన యాజమాన్యం...** క్విస్ ఫెస్ట్ 2026కి సంబంధించి విద్యార్థులకు, అథ్లెట్లకు క్విస్ యాజమాన్యం టీషర్ట్ లను పంపిణీ చేసింది. ఆయా ఆటల పోటీలకు సంబంధించిన జెర్సీలను క్విస్ కళాశాల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి ఆవిష్కరించి వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ... ఇది విద్యార్థులంతా కలిసి చేసుకుంటున్న పండుగ అని అన్నారు. విద్యార్థులంతా చాలా ఉత్సాహంగా అన్ని ఈవెంట్లలో పాల్గొంటున్నారని, దేశంలోని అనేక యూనివర్సిటీల నుంచి ఈఏడాది రిజిస్ట్రేషన్లు వచ్చాయని సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, క్విస్ ఫెస్ట్ 2026 కన్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ, కో - కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ వర ప్రసాద్, కల్చరల్స డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, స్పోర్ట్స్ హెడ్ డాక్టర్ కోటేశ్వరరావు, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు, సతీశ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పెదపల్లిపాలెం బీచ్‌లో తీవ్ర విషాదం

## సముద్ర స్నానం చేస్తూ ఇద్దరు గల్లంతు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 5)

చిన్నగంజాం మండలం పెదపల్లిపాలెం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఇంకొల్లు మండలం దుద్దుకురుకి చెందిన ఇద్దరు విద్యార్థులు సముద్ర స్నానం కోసం బీచ్‌కు వెళ్లి గల్లంతయ్యారు. ఇద్దరి కోసం గాలింపు చేపట్టినట్లు మండల తహాశీల్దార్ జె ప్రభాకకరావు తెలిపారు. తహాశీల్దార్ తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం దుద్దుకూరు హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న బిక్కి అవినాష్(15), చందలూరు శ్రీరామ్(15), గుంజి హేమంత్, తాటిపర్తి హేమంత్ సాయి, చిన్నగంజాం మండలం పెదపల్లిపాలెం సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వచ్చారు. నీటిలో దిగి సరదాగా గడుపుతుండగా బిక్కి అవినాష్, చందలూరు శ్రీరామ్‌లు ప్రమాదవశాత్తు రాకాసి అలల తాకిడికి నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న తహాశీల్దార్ జె ప్రభాకకరావు, ఎస్ఐ రమేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు.

# విజయవాడ తరలివెళ్లిన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 5)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల రాష్ట్రస్థాయి సమావేశం ఈరోజు మధ్యాహ్నం అమరావతిలో జరగబోతోంది. మన నీరు - మన భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర అనే అంశం పై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో.... నియోజకవర్గంలోని 45 సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఈ ఉదయం రెండు బస్సుల్లో అమరావతికి బయలుదేరి వెళ్లారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, స్థానిక టిడిపి కార్యాలయం దగ్గర జెండా ఊపి బస్సులను సాగనంపారు. కార్యక్రమంలో రాళ్లపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు, విఆర్ కోట ఆనకట్ట నీటి సంఘం అధ్యక్షులు తలపనేని రవీంద్రబాబు, రాళ్లపాడు ఈఈ మునిరత్నం, డిఈలు హజరత్, వెంకటేశ్వర్లు, జేఈలు వినోద్, సీతారామయ్య, మనోహర్, అన్నక్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీఈవో చిరంజీవి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 5)

మండలంలోని విప్పగుంట, భోగనంపాడు, రాజోలపాడు, కే అగ్రహారం గ్రామాలలో ఉన్న చెత్త సంపద కేంద్రాలను గురువారం జడ్పీ సీఈవో చిరంజీవి పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త గురించి హరితరాయబారులకు చిరంజీవి అవగాహన కల్పించారు. గ్రామాలలో ఇంటింటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని గ్రామ ప్రజలతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు గీత, చంద్రకళ, నారాయణ, నాయకులు ఉన్నం కొండలరావు, రమణయ్య, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్‌ను కలిసిన ఆల్ ఇండియా పోలీస్ సహాయోగ్ సభ్యుడు రవిచంద్ర




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 5)

గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్‌ని మంగళవారం ఆల్ ఇండియా పోలీసు సహాయోగ్ సభ్యుడు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సంస్థ యొక్క సేవలను ఆయనకు విన్నవించారు. పోలీసుల సహాయకులుగా వారు చేస్తున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని రవిచంద్ర తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, మహిళలు మరియు పిల్లల భద్రత, ట్రాఫిక్ నియమాలు, సామాజిక సేవ సహకారం, యువతకు మార్గదర్శకం వంటి అంశాలలో పాలుపంచుకొని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని రవిచంద్ర అన్నారు. పోలీసు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఘనంగా ఏబి బర్ధన్ నగర్ ద్వితీయ వార్షికోత్సవ సభ



## ఏబి బర్ధన్ నగర్ వాసులకు వారు నివాసం ఉంటున్న చోటనే ఇంటి పట్టాలు పక్కా ఇల్లు మంజూరు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 5)

ఏబి బర్ధన్ నగర్ ద్వితీయ వార్షికోత్సవ సభ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం పిపి కుంట వద్ద 5.2.2024న గోపవరం మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన పేద ప్రజలతో ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జండా పాతి గుడిసెలు వేయించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఆ భూమిని కాపాడుకోవడానికి ఆ గ్రామాల ప్రజలు అటు అధికారులతో ఇటు రాజకీయ పార్టీ నాయకులతో అనేక ఆటుపోట్ల మధ్య ఇబ్బందులు పడుతూ రాత్రనకా పగలనకా ఎండనక వాననక అనేకమైన టువంటి సమస్యలతోటి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అక్కడే స్థిర నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి పట్టా కానీ పక్కా ఇండ్లు కానీ మౌలిక సదుపాయాలైనటువంటి రోడ్లు డ్రైనేజీ కరెంటు వీధిదీపాలు ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడంలో అటు రెవెన్యూ అధికారులు, ఇటు రాజకీయ నాయకులు అందరూ విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల రెండు సెంట్లు ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి ఏబి బర్ధన్ నగర్ వాసుల గోడు వినపడకపోవడం సిగ్గుచేటన్నారు. అక్కడ ప్రజలు అనేక మార్లు గోపవరం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ, ఆర్డీవో కార్యాలయం చుట్టూ, కడప కలెక్టరేట్ వరకు అనేక మార్లు అర్జీ, ధర్నాలు, దీక్షల రూపంలో నిరసనలు తెలియజేసినప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర విడిచి ఆ ఖాళీలలో నివాసం ఉంటున్న అర్హులైన వారందరికీ ఇంటి పట్టా, పక్కా ఇల్లు, మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా స్థానికంగా ఉన్నటువంటి అటు వైసిపి, ఇటు టిడిపి నాయకులంతా ఒక్కటిగా అయ్యి కోట్లాది రూపాయల విలువ చేసే ఆ భూమిని ఏదో విధంగా కబ్జా చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారి పై దృష్టి సారించి కబ్జాకు పాల్పడుతున్నటువంటి భూ కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు పెట్టి అక్కడి పేద ప్రజలకు తక్షణమే వాళ్ళ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కడప జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని వారు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా సహాయ కార్యదర్శులు పివి రమణ, ఇమ్మానియేల్, గోపవరం మండల కార్య దర్శి పెంచలయ్య, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, నాగరాజు, విజయమ్మ, ఏరియా కార్యవర్గ సభ్యులు ఖాదర్ భాష, సలోమి, ఓబులమ్మ, శాఖ కార్యదర్శులు వెంకటయ్య, ఓబులేసు, కమిటీ సభ్యులు పెంచలయ్య, వెంకటేశు, లక్ష్మమ్మ, సుప్రజ, రమాదేవి, బి బి, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఓఏలు, డ్వాక్రా సభ్యులకు అవగాహన సమావేశం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 5)

ఎస్ఐ కే మాధవరావు, కనిగిరి సిబ్బంది కలిసి కనిగిరి పట్టణంలోని డీఆర్డీఏ వెలుగు కార్యాలయంలో వీఓఏలు, డ్వాక్రా సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలు, పిల్లల పై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, గంజాయి, శక్తి యాప్ వినియోగం, రోడ్డు ప్రమాదాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు.




# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

### సీపీఎం ఆధ్వర్యంలో ఉలవపాడు తహసీల్దార్‌కి వినతి







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 5)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని,కొత్తగా ప్రవేశపెట్టిన విబిజి రాంజీ స్కింను తక్షణమే రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి 40% రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, పని గ్యారంటీ హక్కును రద్దు చేస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గురువారం ఉలవపాడు మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి, తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుందని పేర్కొన్నారు. 2005 సంవత్సరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90% నిదులిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతమే భరించేది. కానీ కొత్త చట్టంలో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40% భరించాలని చెప్పింది. అంటే ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించలేవని పేర్కొన్నారు. అంటే క్రమేనా దురుద్దేశంతో ఈ పథకాన్ని ఎత్తివేయడానికే కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి స్కీమ్ ను తెచ్చిందని తెలిపారు. వందరోజుల పని 125 కు పెంచామని ప్రచారం చేస్తున్నారు. కానీ వ్యవసాయ పనిలో ముమ్మరంగా ఉన్న సంవత్సరంలోనే 60 రోజు పనులు నిలుపుదల చేయాలని స్కీంలో పేర్కొన్నారు. ఈ విధంగా ఉపాధి హామీ పథకంలో పని హక్కు గ్యారెంటీ పోయి గ్రామాలలో భూస్వాముల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ పథకానికి అన్యాయం జరుగుతుంటే మన రాష్ట్రంలోనే తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు కనీసం నోరు మెదపక పోవటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఉలవపాడు ప్రాంతీయకమిటీ నాయకులు ఏలూరి నాగార్జున, కొమరగిరి వెంకటేశ్వర్లు, కత్తి సుజాత, జే వెంకటేశ్వర్లు, శివకుమార్, మీరాసా, వి అర్చన, కత్తి కామాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 5)

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. కనిగిరి సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్ పై గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 17 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. వారందరికి కౌన్సిలింగ్ నిర్వహించి మైనర్లమయిన మేము వాహనాలు నడపమని వారితో ప్రమాణం చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 105 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వారి పై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల పై తల్లిదండ్రులకు, మైనర్లుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్‌ఛార్జి ఎస్ఐ మాధవరావు, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాల్లో వెలువడే చెత్త, మురుగును పద్ధతి ప్రకారం తొలగించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 5)

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రాంతాలలో వెలువడే చెత్త, మురుగును పద్ధతి ప్రకారం తొలగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల అనుసరించి చెత్త తొలగింపుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఘన వ్యర్థాలు నిర్వహణ, తొలగింపుపై మునిసిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తతో పర్యావరణానికి హాని, అనర్థాలను కలిగించే అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. మురుగునీటి నిర్వహణ విషయంలో అధికారులు అలసత్వం ఉండరాదన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త, ఘన వ్యర్థాల సేకరణ జరగాలన్నారు. చెత్త, ఘన వ్యర్థాల విభజన నిబంధనలనుసరించి చేపట్టాలన్నారు. ఘన వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రాసెసింగ్ యూనిట్లకు పంపే అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల పట్టణం నుంచి 35.7 టన్నుల చెత్త తొలగింపుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన ఘన వ్యర్థాలను జిందాల్ ఫ్యాక్టరీకి పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంతో అధికారులు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. మురుగునీటిని పద్ధతి ప్రకారం పట్టణం నుంచి దిగువ ప్రాంతాలకు మళ్లించడం, బయటకు పంపడం, శుద్ధి చేసే యూనిట్ లను విస్తరింప చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, కమిటీ సభ్యులైన కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు, ప్రజారోగ్య శాఖ అధికారులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజాబాబుని కలిసిన సురేష్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 5)



గ్రూప్ 2 ఫలితాలలో జోన్2 ఓపెన్‌లో సబ్ రిజిస్టర్‌గా పరుసు సురేష్ ఉద్యోగం పొందారు. బుధవారం రాత్రి ఒంగోలు ప్రకాశం భవనంలో కలెక్టర్ రాజాబాబును కలిసి అభినందనలు తెలిపారు. రాజాబాబు సురేష్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు పంచాయతీ కార్యదర్శి పరసు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పథకం గడువు పొడిగింపు



## నగర పాలక సంస్థ కమిషనర్

### డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 5)

జనవరి 23తో ముగిసిన ఎల్ఆర్ఎస్ పథకం గడువును రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ 23వరకు పొడిగించినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు తెలిపారు.గతంలో ఉన్న ఫీజులు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం మరో మారు అవకాశం కల్పించిందని అన్నారు.10వేల రూపాయలు చెల్లించి అక్రమ లే అవుట్‌లు, ఖాళీ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని కమీషనర్ కోరారు. కర్మబద్ధీకరణను నోచుకోని వాటిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరుగుతుందన్నారు. వాటితో పాటుగా బీపీఎస్ పథకం ద్వారా నగరంలో 4 వేలకు పైగా అక్రమ నిర్మాణాల భవన యజమానులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ చిట్ట చివరి అవకాశాన్ని నగర ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

### పట్టణ, గ్రామస్థాయిలో నూతన చట్టాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### మాదకద్రవ్యాలు వద్దు

### జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్ళుతున్న ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసు సిబ్బంది









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్కాపురం, ఫిబ్రవరి 5)**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో కలిసి విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలపై నేరాలు, అనధికార చిట్టీలు, మాదకద్రవ్యాలు వలన అనర్ధాలు మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన రక్షణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రజలకు చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. మహిళలపై జరుగుతున్న నేరాలపై కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని, ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, అత్యవసర హెల్ప్‌లైన్లు, చట్టపరమైన హక్కులపై వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, న్యూ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా లింకులకు స్పందించవద్దని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు తెలియజేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్‌తో పాటు కుటుంబాలు నష్టపోతుందని పోలీసులు హెచ్చరించారు. మత్తు పదార్థాల బారిన పడితే ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టం, నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు చట్టరీత్యా నేరమని, కఠిన శిక్షలు ఉన్నాయని వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. రోడ్డు భద్రత అంశంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం అనంతరం నిర్వహించిన ర్యాలీలో డ్వాక్రా మహిళలు చురుకుగా పాల్గొని, నేరరహిత సమాజం, మహిళల భద్రత, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ భద్రతపై నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్రజలతో కలిసి పనిచేసినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమని, మహిళల భద్రత, ప్రజాభద్రతే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీస్ శాఖలు స్పష్టం చేశాయి.

## ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 5)**

ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గురువారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోని మరుగు దొడ్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ఆవరణలో టాయి లెట్స్ శుభ్రంగా లేకపోవడంపై అసహైన వ్యక్తం చేశారు. ప్రయాణికు లకు ఎలాంటి అసౌక ర్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ డిఎం లావణ్య కు సూచనలు చేశారు. సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ లో మరుగు దొడ్లకు రూ.10 లు తీసుకుంటున్నారని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని ఆర్‌టిసి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఆర్‌టిసి డిఎం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## గోడ, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

### విఐపి పాస్‌లు రద్దు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 5)**

దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ పార్వతీ సమేత నిర్మమమహేశ్వరస్వామి వారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 నుండి 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యలు తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ విశేష పూజలు, వివిధ వాహన సేవలు, ప్రత్యేక అలంకరణలతో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ శనివారం రాత్రి 8.30 గంటలకు అంకురార్పణతో వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 8వ తేదీ ఉదయం ధ్వజారోహణ, రాత్రి పార్వతీ పరమేశ్వర అలంకారం, 9 నుండి 13 వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి వేళల్లో పిగిలిగొట్టు ఉత్సవం, గంగావతరణం, చంద్రవాహనం, అశ్వవాహనం, శేష వాహనం మరియు హంసవాహన సేవలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 14వ తేదీ రాత్రి 7.30 గంటలకు బ్రాహ్మణ సంతర్పణ, రాత్రి 12 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం, అనంతరం తెల్లవారుజామున గజోత్సవం జరుగుతుందన్నారు. 15వ తేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 12 గంటలకు నందిసేవ, ఉమామహేశ్వర అలంకారం, 16వ తేది ఉదయం 11.30 గంటలకు అత్యంత కీలకమైన రథోత్సవం, అనంతరం గౌరీ శంకర అలంకారం, 17వ తేదీ మంగళవారం ఉదయం పూర్ణాహుతి, వసంతోత్సవం, రాత్రి ధ్వజావరోహణతో ఉత్సవాలతో బ్రహ్మోత్సవ వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య మాట్లాడుతూ వివిధ కుటుంబాల వారు ఉభయదాతలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు అందుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం శివరాత్రి వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను దేవాదయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు స్వయంగా పరిశీలించారు. భక్తులకు అందే సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. త్వరితగతిన ప్రతి భక్తుడు స్వామి వారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు స్వామి ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం విఐపి పాస్‌ల వ్యవస్థను రద్దు చేసిందని తెలిపారు. అదే విధంగా విఐపిలకు ప్రత్యేక క్యూలైన్ మాత్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విఐపిల దర్శనాలను ఆలయ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జి శ్రీధర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు జి సత్యనారాయణ, చైతన్య, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా బ్రహోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక, ఆహ్వాన పత్రికలను అసిస్టెంట్ కమిషనర్ ఆవిష్కరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com